వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 176 గురువారం | 11 జనవరి 2024 | పేజీలు : 08 | వెల రూ. 5


8లో

# అబద్ధాల ముందు అభివృద్ధి ఓడిపోయింది

నోటికి వచ్చిన వాగ్దానాలతో ప్రజలను మోసగించారు

మానుకోట పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో కేటీఆర్




# కేయూ C/o. కాంట్రవర్సీ

**వీసీ తాటికొండ రమేశ్‌కు అవినీతి మరకలు**

గత ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహార శైలి

**సీనియర్లను కాదని జూనియర్లకు పదవులు**

ప్రొఫెసర్లపై కక్ష సాధింపు చర్యలు

**పీహెచ్‌డీ అడ్మిషన్లలోనూ అవకతవకలు**

కబ్జా కోరల్లో యూనివర్సిటీ భూములు

**కాంగ్రెస్ సర్కార్‌లోనైనా పాలన గాడిన పడేనా..?**

కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులకు చదువుల దేవాలయం.. ఇక్కడ చదివిన ఎంతో మంది దేశ, విదేశాల్లో స్థిరపడిపోయారు. మరెందరో ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నారు. అలాంటి చదువుల దేవాలయం ఈ మధ్య కాలంలో నిత్యం ఏదో ఒక అంశంతో తరుచూ వివాదాస్పదంగా మారుతోంది. ఉద్యమాలకు ఊపిరిలూదిన కేయూ ఇప్పుడు వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. భావి భారత పౌరులను తీర్చిదిద్దాల్సిన యూనివర్సిటీ పరువు, ప్రతిష్ఠలు అంతర్గత కుమ్ములాటలతో రోడ్డున పడుతున్నాయి. ఇలాంటి వాటికి ముగింపు పలకాలన్న ప్రతిసారి ఏదో ఒక కొత్త సమస్య కేయూను అతలాకుతలం చేస్తోంది. అయితే పది సంవత్సరాల తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ లోనైనా కేయూ సమస్యలపై దృష్టి సారించి వాటికి చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి


వివరాలు 2లో..


2లో

# ఎంపీ ఎన్నికలకు సిద్ధంగా ఉండు

బీఆర్ లెనిన్‌కు సీపీఐ నేతల సూచన


8లో

# ఏసీబీకి చిక్కిన జనగామ డీఎంహెచ్ఓ

రూ.50వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి


8లో

# ముందస్తు సంక్రాంతి వేడుకలు

తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాలలో సంబురాలు

ముగ్గుల, గాలిపటాల పోటీలు

# కేయూ కేరాఫ్ కాంట్రవర్సీ




**వీసీ తాటికొండ రమేశ్‌కు అవినీతి మరకలు**

**గత ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహార శైలి**

**సీనియర్లను కాదని జూనియర్లకు పదవులు**

**ప్రొఫెసర్లపై కక్ష సాధింపు చర్యలు**

**పీహెచ్‌డీ అడ్మిషన్లలోనూ అవకతవకలు**

**కబ్జా కోరల్లో యూనివర్సిటీ భూములు**

**కాంగ్రెస్ సర్కార్ లోనైనా పాలన గాడిన పడేనా..?**

**వరంగల్ వాయిస్, హనుమకొండ ప్రతినిధి :** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో రెండో పెద్ద యూనివర్సిటీగా కీర్తి గడించిన కాకతీయ యూనివర్సిటీ ప్రతిష్ట వరుస వివాదాలతో మసకబారుతోంది. వీసీగా తాటికొండ రమేశ్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కేయూ ఏదో ఒక వివాదంలో నానుతూ వస్తోంది. ఆయన నిరంకుశత్వంగా వ్యహరించడంతో విద్యార్థులు వివిధ సందర్భాల్లో ఆందోళన బాట పట్టారు. ప్రొఫెసర్ల మధ్య అతంర్గత విబేధాల మూలంగా యూనివర్సిటీ పరువు రోడ్డున పడింది. దీంతో విద్యా బండాగారంగా పేరు గడించాల్సిన యూనివర్సిటీ రాజకీయాలకు వేదికగా మారింది.

## వీసీ రమేశ్ తీరే కారణం..

కేయూ వీసీగా 2021లో తాటికొండ రమేశ్ బాధ్యతలు చేపట్టిన నాటినుంచి వివాదాస్పదుడిగానే గుర్తింపు పొందారు. పీహెచ్ డీ అడ్మిషన్లలో అవకతవకలు.. ప్రొఫెసర్, సీనియర్ ప్రొఫెసర్ల ప్రమోషన్లలో అక్రమాలు.. రిటైర్డ్ అయిన వ్యక్తిని రిజిస్ట్రార్ గా నియమించుకోవడం.. న్యాక్ గ్రేడ్ కోసం ఫేక్ ప్రాజెక్టులు చూపెట్టడం.. కేయూ భూమిని ఆక్రమించి ఇల్లు కట్టుకున్న వర్సిటీ ఉద్యోగికి వత్తాసు పలకడం.. సీనియర్లను కాదని జూనియర్లకు పరిపాలన పదవులు అప్పగించడం.. ఇలా అనేక ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. మునుగోడు బై ఎలక్షన్ పోలింగ్ రోజున బీఆర్ఎస్ కు మద్దతుగా ఓ పత్రికలో ఏకంగా కేయూ వీసీ వ్యాసమే రాశారు. పీహెచ్ డీ అడ్మిషన్లలో అక్రమాలపై ఆందోళనకు దిగిన విద్యార్థులపై కేసులు పెట్టడం, పోలీసులు కొట్టడం రాష్ట్ర వ్యాప్తంగా అప్పట్లో సంచలనం సృష్టించింది. దీని వెనుక వీసీ ఉన్నారని విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం తదితరులు స్వయంగా కేయూకు వెళ్లి విద్యార్థుల ఆందోళనకు మద్దతు పలికారు. పలువురు ప్రొఫెసర్లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారన్న నేపంతో స్టూడెంట్ యూనియన్ నేతలపై అక్రమ కేసులు పెట్టించారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. అయితే వీసీ తాటి కొండ రమేశ్ కు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించే అప్పటి ఎమ్మెల్సీ, ప్రస్తుత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి మధ్య సన్నిహిత సంబంధాలు ఉండటంతోనే వీసీగా అవకాశం వచ్చిందనే ఆరోపలు ఉన్నాయి. వీసీ అర్హతలకు సంబంధించి కూడా ఆయనపై యూజీసీకి ఫిర్యాదు చేసిన సంఘటనలు కేయూ పరువును దిగజార్చాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

## పీహెచ్‌డీ అడ్మిషన్లలో అవకతవకలు..

కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్‌డీ కేటగిరి-2 అడ్మిషన్లలో అవకతవకలు జరిగాయని విద్యార్థులు ఆందోళనకు దిగడం రాష్ట వ్యాప్తంగా అప్పట్లో సంచలనంగా మారింది. ఈ క్రమంలో వర్సిటీ వీసీ టి.రమేశ్ పోలీసులతో కొట్టించారని కేయూ విద్యార్థి జేఏసీ నేతలు ఆందోళనలు, నిరాహార దీక్షలు కూడా చేశారు. వీసీని వెంటనే బర్తరఫ్ చేయాలని, అడ్మిషన్లలో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని పెద్ద ఎత్తున ఆ సయయంలో డిమాండ్ చేశారు. పీహెచ్‌డీ అడ్మిషన్లు, న్యాక్ పేరుతో వర్సిటీలో దోచుకున్న డబ్బులపై విచారణ చేపట్టాలన్నారు. విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టిన విద్యార్థి ద్రోహి వీసీ రమేశ్ అని ధ్వజమెత్తడటంతో కేయూ పరువు మొత్తం పోయింది.


వరంగల్ వాయిస్, ఫైల్ ఫోటో

## కబ్జా కోరల్లో కేయూ భూములు..

కాకతీయ యూనివర్సిటీ ఏర్పడినప్పుడు ప్రభుత్వం 612 ఎకరాల భూమిని అప్పగించింది. ఈ భూములు కుమార్ పల్లి, పలువేల్పుల, లష్కర్ సింగారం శివార్లలో ఉండడం, ఈ భూమికి చుట్టూ ప్రహరీ లేవకపోవండతో ఆక్రమణకు గురైంది. కేయూ భూములకు ఆనుకొని ఉన్న సర్వే నెంబర్లతో తప్పుడు పత్రాలు సృష్టించి కొందరు కబ్జాకోరులు తమ పేర్లమీద రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఇందులో కొందరు పోలీసు అధికారులు, పొలిటికల్ లీడర్లు కూడా ఉన్నారు. కేయూకు చెందిన దాదాపు 12 ఎకరాలు భూమి కబ్జాకు గురైనట్లు, ఈ భూముల రిజిస్ట్రేషన్ విలువనే సుమారు రూ.80 కోట్లు ఉంటుందని అంచనా. ఈ కబ్జాదారులు దాదాపు 20 మంది ఉన్నట్లు అప్పట్లో పోలీసులు గుర్తించి వారిపై రౌడీ షీట్ కూడా తెరిచారు. అయితే ఈ భూ కబ్జాదారులకు వీసీ కూడా వంతపాడటంతో ఈ విషయం వివాదస్పదంగా మారి తీవ్ర చర్చనీయాశంగా మారింది.

## పదోన్నతుల్లో అక్రమాలు..

అధ్యాపకులకు రావాల్సిన పదోన్నతుల ఎరియర్స్ మూడు, నాల్గవ ఇన్ స్టాల్ మెంట్లు కొందరికి ఇచ్చి మరికొందరికి ఇవ్వడం లేదని అప్పట్లో అకుట్ అధ్యక్షుడు ఆచార్యుడు తౌటం శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మామిడాల ఇస్తారి ఆరోపించారు. దీనిపై యూజీసీకి ఫిర్యాదు కూడా చేశారు. 2010 బ్యాచ్ అధ్యాపకులకు ఇప్పటి వరకు పదోన్నతులకు సంబంధించి ఇంటర్వ్యూలపై నిర్ణయం తీసుకోకపోవడం, యూనివర్సిటీ సమస్యలు పరిష్కరించకుండా కొందరికి కావాలని షోకాజ్ నోటీసులు, క్రమశిక్షణ చర్య, బదిలీల పేరుతోల వీసీ రమేశ్ భయభ్రాంతుకులకు గురి చేశారని అకుట్ ఆరోపించింది. అయితే వీసీ రమేశ్ నిరంకుశంగా వ్యవహరించి అయిన వారికి అర్హతలు లేకున్నా అందలమెక్కించి.. కానీ వారికి అన్ని అర్హతలున్నా పట్టించుకోలేని తీరుపై తీవ్రంగా విమర్శలు వచ్చాయి.

## అవినీతి కలంకం..

కేయూలో ఏసీబీ సోదాలు కలకలం రేపాయి. ఇటీవల రూ.50 వేలు లంచం తీసుకుంటూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య ఏసీబీకి పట్టుబడ్డారు. విద్యార్థుల ట్యూషన్ ఫీజులు, ఇతర రుసుముల స్వీకరణలో జరిగిన రూ.మూడు కోట్ల కుంభకోణంపై ఏ ఆర్ కిష్టయ్య, ప్రిన్సిపాల్ బన్న అయిలయ్యపై విచారణ కమిటీ వుండగానే ఏఆర్ కిష్టయ్యను వీసీ రమేశ్ క్యాంపస్ కు మార్చారు. న్యాక్ కోసం కేటాయించిన రూ.10 కోట్ల బిల్లులపై చేతి వాటం కోసమే కిష్టయ్యను క్యాంపస్ కు వీసీ రమేశ్ బదిలీ చేయించారని గతంలో ఆరోపణలు కూడా వచ్చాయి. యూనివర్సిటీలో కీలకమైన నాలుగు కార్యాలయాలకు కిష్టయ్య ను ఒక్కడినే అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా వీసీ నియమించారు. న్యాక్ సందర్భంగా వర్సిటీలో రోడ్లు, హాస్టళ్లు, ఇతర బిల్డింగ్ ల కోసం రూ.10 కోట్ల కేటాయించారు. వీటిలో కమీషన్ల కొరకే బిల్డింగ్ డివిజన్, పబ్లికేషన్స్ సెల్, హాస్టల్ ఆఫీస్ లతో పాటు యూనివర్సిటీ ఆడిట్ ఆఫీస్ కు కూడా కిష్టయ్య నే అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా నియమించారు. ఒక హాస్టల్ లోనే ఒక పాలు అమ్మే వ్యాపారి దగ్గరనుంచి యాభై వేలు లంచం తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇంకా దీని వెనుక వీసీ రమేశ్ లాంటి పెద్ద పెద్ద తిమింగలాలు ఉన్నాయనే ఆరోపణలతో ఏసీబీ విచారణ జరుపుతుండటం విశేషం.

## ఉద్యోగి మృతిపై అనుమానాలు..

కాకతీయ యూనివర్సిటీ ఉద్యోగి మధుసూదన్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. కేయూలో కాంట్రాక్టు వర్క్స్ కూడా చేస్తున్న మధుసూదన్‌కు యూనివర్శిటీ నుంచి రూ. 13లక్షలు బకాయిలు రావాల్సి ఉంది. ఇవి చెల్లించకుండా యూనివర్సిటీ అధికారులు వేధించడం వల్లే మధుసూదన్ మృతి చెందాడని బంధువుల ఆరోపిస్తూ కేయూలో నిరసన చేపట్టారు. మృత దేహాన్ని యూనివర్సిటీ పరిపాలనా భవనం ముందు ఉంచి ఆందోళనకు దిగారు. పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడ నుంచి వెళ్లమని చెప్పడంతో వీసీ, రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ల తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే 2021 నుంచి వీసీ తాటికొండ రమేశ్ పై ఎన్ని ఆరోపణలు వచ్చినా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించిందన్న ఆరోపణలున్నాయి. దీంతో వీసీ రమేశ్ తాను ఏమీ చేసినా అదే వేదమన్నట్లు ప్రవర్తించారు. అప్పడు వీసీ ఆగడాలపై ఆరోపణలు గుప్పించిన కాంగ్రెస్ ఇప్పుడు అధికారంలోకి వచ్చింది. దీంతో కేయూలో అక్రమాలకు తెరపడుతోందన్న ఆశతో విద్యార్థులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు. మరీ కాంగ్రెస్ ప్రభుత్వం కేయూపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి..

# గట్టమ్మ ఎదురు పిల్ల పండగకు నిధులు కేటాయించాలి

**ఐటీడీఏ పీవో అంకిత్‌ను కలిసిన ఆదివాసీలు**

**వరంగల్ వాయిస్, ములుగు :** ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ ఆధ్వర్యంలో ఏటూరునాగరం పీవో అంకిత్ ని గురువారం కలిసి మేడారం మహా జాతర సందర్భంగా ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద ఎదురుపిల్ల పండగకు నిధులు కేటాయించమని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి ఆదివాసి నాయకపోడ్ జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ మాట్లాడుతూ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద ఆదివాసీ నాయక పోడ్ గట్టమ్మ పూజారుల ఆధ్వర్యంలో ఎదురు పిల్ల పండగను నిర్వహిస్తారన్నారు. ఆదివాసి నాయకపోడ్ ల ఆచార సంస్కృతి సంప్రదాయంలో ప్రకారం కనువిందు చేసే విధంగా ఫిబ్రవరి 14న మేడారం మహా జాతరకు వారం రోజుల ముందు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయక పోడు ఆరాధ్య దైవమైన లక్ష్మీ దేవర్ల నృత్యాలతో ములుగు జిల్లా కేంద్రంలో ఆదివాసి నాయక పోడు గట్టమ్మ పూజారుల ఆచార సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం ఐదు వేల మందితో కనువిందు చేసే విధంగా ఈ ఎదురు పిల్ల పండగను నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా ఏడు




లక్షల రూపాయలు నిధులను కేటాయిచమన్నారు. కాబట్టి ములుగు గట్టమ్మ దేవాలయం వద్ద ఎదురు పిల్ల పండగకు ఐటీడీఏ నుంచి ఈ కార్యక్రమానికి సరిపడా నిధులు కేటాయించాలని ఐటీడీఏ పీవో అంకిత్ ని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు గట్టమ్మ ప్రధాన పూజలు కొత్త సదయ్య, ఆకుల మొగిలి, పరిగిల సమ్మయ్య, కృష్ణ, భాగ్యలక్ష్మి, మల్లయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎన్నికలకు సిద్ధంగా ఉండు

**బీఆర్ లెనిన్‌కు సీపీఐ నేతల సూచన**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులను పార్టీ కార్యాలయంలో గురువారం బీఆర్ లెనిన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇండియా కూటమి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా తన పేరును పరిశీలించాలని బీఆర్ లెనిన్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన నారాయణ, కూనంనేని సాంబశివరావు, తాము అడిగే స్థానంలో వరంగల్ ఉందని, సిద్దంగా ఉండాలని నారాయణ, కూనంనేనిలు సూచించినట్లు లెనిన్ తెలిపారు.

## ఏకశిలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**వరంగల్ వాయిస్, దామెర :** దామెరలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి పాల్గొని గొబ్బెమ్మలను, గౌరీ దేవిగా పూజించే కార్యక్రమాన్ని నిర్వహించారు. పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు, మహిళ ఉపాధ్యాయునిలు వివిధ రకాల రంగులను ఉపయోగించి రంగవల్లుల కార్యక్రమంలో పాల్గొని పాఠశాల ప్రాంగణాన్ని అరుదైన సంక్రాంతి ముగ్గులతో నింపారు. పలువురు విద్యార్థులు ఎగరేసిన పతంగులు ఆకాశాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాప్ ఇంచార్జి నవీన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటూ వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్ జాయింట్ సెక్రెటరీ హీన ఉస్మాన్ సూచించారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ఆరేపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాన్ని ఆయా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్ జాయింట్ సెక్రెటరీ హీనా ఉస్మాన్ పాల్గొని కేంద్ర పథకాలపై అవగాహన కల్పించారు. ఆదిరెడ్డి భారత్ గ్యాస్ ప్రోప్రైటర్ దుంపల తిరుపతిరెడ్డి, స్టేట్ బ్యాంక్ లీడ్ బ్యాంకు మేనేజర్, బ్రాంచ్ మేనేజర్ చక్రధర్, పోస్ట్ ఆఫీస్ సూపరిండెంట్ హనుమంత్, సబ్ పోస్ట్ మాస్టర్ జీవన్ రావు, ప్రభుత్వ వైద్యాధికారి సాయి కృష్ణ, వెటర్నరీ డాక్టర్ సునీల్, అగ్రికల్చర్ ఏ ఈఓ అర్చన తదితరలు పాల్గొన్నారు.

## ఘనంగా అమావాస్య చండీ హెూమం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరంలోని 20వ డివిజన్ లోని అతి పురాతన ప్రసిద్ధిగాంచిన కాకతీయ రాజులు నిర్మించినటువంటి కాశిబుగ్గ శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో గురువారం అమావాస్య సందర్భంగా రంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా చండీ హెూమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వంగరి రవి, ప్రధాన కార్యదర్శి చిలుపూరి సురేష్, కోశాధికారి సుల్తానా సమ్మక్క, ఆలయ కమిటీ మెంబర్స్ మౌటం శ్రీనివాస్, దేవాలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల కృష్ణమాచార్యులు, రామాచార్యులు, విక్కీ, మంచాల సుజనా శ్రీనివాస్, కోలా కవిత, కూరపాటి రోజా, కూరపాటి విజయ, వంగరి సమ్మయ్య, రాగుల ప్రసాద్, నీలం శ్రీనివాస్, గడ్డం భాస్కర్ తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**వరంగల్ వాయిస్, మల్లూర్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా ప్రభారీ ఆఫీసర్ దీక్షిత్ అన్నారు. గురువారం మండలంలోని కొయ్యూరులో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం మహాలక్ష్మి, చేయూత పథకం, స్త్రీ శక్తి పథకం, ఆయుష్మాన్ భారత్, ఆటల్ పెన్షన్ యోజన లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ప్రజలకు ప్రయోజనాన్ని కల్పించాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను కేంద్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ పథకాలపై అవగాహన కల్పించడానికి గ్రామాల్లో ప్రొజెక్టర్లను ఏర్పాటు చేసి ప్రభుత్వం చేపట్టే పథకాలు, సౌకర్యాలను వివరిస్తున్నట్లు తెలిపారు. అలాగే డ్రోన్ లతో పంట పొలాలకు పురుగు మందుల పిచికారీ, బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించనున్నట్లు వివరించారు. అధికారులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ మల్హల్ రావు, ఎంపీడీవో నరసింహమూర్తి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో విక్రమ్ కుమార్, ఎంపీటీసీ ఏనుగు నాగరాణి, సర్పంచ్ లింగమూర్తి, ఉప సర్పంచ్ మమత, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్లు, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మిత్ర టీం లీడర్ అనిల్, ఐకేపీ ఏపీఎం కమల, కార్యదర్శి ప్రసాద్, వైద్య, పోస్టల్ గ్రూపు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ వడ్డె ఓబన్న జయంతి వేడుకలు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి టి.శైలజ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా గారు పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరాటంలో ఒడ్డె ఓబన్న సైన్యాధ్యక్షుడిగా పనిచేశాడని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. బ్రిటీష్ పాలకులను గడగడలాడించిన మహావీరుడు ఓబన్న అని కొనియాడారు. ఒక సంచార జాతిలో పుట్టిన ఒడ్డె ఓబన్న సేవలు మరువలేనివన్నారు. వడ్డెరలు అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, సీపీవో కే.సామెల్, సీఈవో విజయలక్ష్మి, డీఆర్డీవో పురుషోత్తం, ఫిషరిష్ అధికారి అవినాష్‌లతో వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో యువజనోత్సవాలు




**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వర్ధన్నపేట శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా స్థానిక విద్యార్థులతో భారీ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు బెల్లం కార్తీక్ పాల్గొని మాట్లాడుతూ స్వామి వివేకానంద జనవరి 12, 1863లో జన్మించాడు. బెంగాలీలో 'షామీ బిబేకానందో' ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి. ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రములలో సమాజంపై అత్యంత ప్రభావం కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు. ఆయన భారతదేశాన్ని జాగృతం చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రాలను తన ఉపన్యాసాల ద్వారా, వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి అతనికి ఉందన్నారు. ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే 1902 జూలై 4న మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం"గా ప్రకటించిందనీ తెలిపారు. ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, దేశం కోసం పనిచేసేందుకు సిద్దంగా ఉండాలని, జాతీయవాదులుగా తయారు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అజయ్, శశాంక్, రాజు, స్థానిక విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ జిల్లాలోని కాంగ్రెస్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికలలలో ఎలాగైతే కష్టపడ్డారో, అదేవిధంగా కష్టపడి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే బాధ్యత మనపై ఉందన్నారు. ఈ నెల సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లను, ముఖ్య నాయకులను, పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. అందరు కొత్త, పాత అనే బేధం లేకుండా కలిసి పని చేయాలని పార్టీ ముఖ్య నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ ముఖ్య నాయకులు మైసారపు సిరిల్ లారెన్స్, గోల్కొండ, సిలువేరు విజయ భాస్కర్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా సీఎంఆర్ రైస్ అందించాలి

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఖరీఫ్, రబీ పంటల ధాన్యాన్ని మిల్లర్స్ మర పట్టించి నిర్ణీత గడువులోగా సీఎంఆర్ రైస్ అందించకపోతే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ హెచ్చరించారు. గురువారం ఐడీఓసీలోని కలెక్టర్ సమావేశ మందిరంలో సీఎంఆర్ రైస్ లక్ష్యాలను అదనపు కలెక్టర్ తో కలిసి అధికారులు రైస్ మిల్లర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లుల వారీగా కేటాయించిన లక్ష్యాలను అదనపు కలెక్టర్ డేవిడ్ సమీక్షించగా అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యాన్నినిర్ణీత వ్యవధిలోగా నిర్దేశించినట్లు ధాన్యాన్ని మిల్లర్స్ మర పట్టించి రైస్ గా మార్చి ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. అధికారులు రోజువారీగా లక్ష్యాలను ఇస్తూ నివేదిక ఇవ్వాలన్నారు. అదేవిధంగా మిల్లర్స్ ధాన్యం మర పట్టించడం విషయంలో అలసత్వం వహించకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షణ చేయాలన్నారు. రోజువారి లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా సివిల్ సప్లై మేనేజర్ కృష్ణవేణి, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, రైస్ మిల్లర్స్ పాల్గొన్నారు





## ముల్కనూరు టీఎస్ మోడల్ స్కూల్‌లో దరఖాస్తులకు ఆహ్వానం



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** ముల్కనూరులో గురువారం టీఎస్ మోడల్ స్కూల్ లో 2024-25 విద్యాసంవత్సరానికి గాను 06తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బండి కుమార్ తెలిపారు. ఈనెల 12 నుంచి 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష ఎప్రిల్ 7న నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 6వ తరగతి విద్యార్థులకు ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు 07వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. కాబట్టి విద్యార్థులు ఆన్ లైన్ లో అప్లై చేసుకుని సంబంధిత కాపీని టీఎస్ మోడల్ స్కూల్ ముల్కనూరులో అందించగలరని విజ్ఞప్తి చేశారు. ముఖ్య గమనిక ఏమిటంటే 6వ తరగతి లో 100 సీట్లు 7వ తరగతి నుంచి 10 వ తరగతులకు సంబంధించిన ఖాళీలను అనుగుణంగా భర్తీ చేయబడునని తెలిపారు. కాబట్టి దరఖాస్తు చేసుకునేవారు http://Telanganams.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని ప్రకటన విడుదల చేశారు.

## కూల్చివేతలను ఆపాలని వినతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ మహానగరంలోని వివిధ ప్రాంతాలలో కార్పొరేషన్ అధికారులు వీధి వ్యాపారుల అడ్డాల తొలగింపును ఆపాలని గురువారం ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రషీద్ కు విజ్ఞప్తి చేశారు. బాధిత వీధి వ్యాపారులు మల్లేశం రమేష్‌తో కలిసి అడిషనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ దశాబ్దాలుగా వీధి వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్న వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపకుండా వారి షాపులను వ్యాపారాలను తొలగించటం అన్యాయమని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చొరవ తీసుకొని మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి వ్యాపారాల తొలగింపును తత్కాలికంగా నిలుపుదల చేశారు. కానీ, వీధి వ్యాపారులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. స్వనిధి పథకం ద్వారా దేశంలో అత్యధికంగా వరంగల్ నగరంలోని వీధి వ్యాపారులే లబ్ధి పొందారనే విషయాన్ని గుర్తు చేస్తూ విధి వ్యాపారులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అడిషనల్ మున్సిపల్ కమిషనర్ రషీద్ స్పందిస్తూ ట్రాఫిక్‌కి తీవ్రఅంతరాయం కలిగించని వీధి వ్యాపారులకు అన్యాయం జరగకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## కేటీఆర్‌ను కలిసిన ఎండీ ఫరీద్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెలంగాణ భవన్ వేదికగా జరిగిన మహబూబాబాద్ లోక్ సభ ఎన్నికల సన్నాహక సమావేశంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఫలితాలపై వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు వివరించారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. ఉద్యమ పార్టీ అయిన బీఆర్ఎస్ కు గెలుపోటములు సహజమని, పడిన ప్రతిసారి ఉవ్వెత్తున ఎగిసిన సందర్భాలు అనేకం ఉన్నాయని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయడం గురించి అంశాలను వివరిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఓ వినతి పత్రాన్ని అందజేశారు.

## కబడ్డీ టోర్నమెంట్‌లో గెలిచి జిల్లాకు పేరు తేవాలి



**వరంగల్ వాయిస్, ములుగు:** కబడ్డీ టోర్నమెంట్ లో గెలిచి ములుగు జిల్లాకు పేరు తేవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాదం ప్రవీణ్ అన్నారు. గురువారం వరంగల్ జిల్లా కేంద్రంలోని జేఎన్‌ఎం స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు వెళ్తున్న ములుగు జిల్లా కబడ్డీ క్రీడా కారులకు టీ షర్ట్స్ పంపిణీ చేసి, వారికీ శుభాభినందనలు తెలియజేసిశారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ జనార్ధన్ పాల్గొన్నారు.

## శ్రీ వేద పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**వరంగల్ వాయిస్, పరకాల :** మండలంలోని పెద్దకొడపాక గ్రామంలో శ్రీ వేద పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు రంగవల్లులతో పాఠశాలను అలంకరించి భోగి మంటలు వేసి భోగి మంటల చుట్టూ నృత్యాలు చేసి పిల్లలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ పండుగలలో ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని, దానిని రైతులు కొత్త ధాన్యం రావడంతో జరుపుకుంటారని విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేద, శ్రీవాణి, ప్రియాంక , సల్మా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రదానం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల కేంద్రంలో గల కస్తూర్బా స్కూల్ నిర్వహించిన వ్యాస రచన కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థులకు ఆదర్శ యూత్ సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలోసట్టు గిరిబాబు, మహమ్మద్ జహంగీర్, మంతెన రవి, ఇళసరపు సతీష్, మంద నరేష్, మంద విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో ప్రయాణికుల కిటకిట



**వరంగల్ వాయిస్, ములుగు :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మహిళలకు ఉచిత ప్రయాణమని హామీలు ఇచ్చారు. గెలిచిన అనంతరం ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలకు పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులకు ఉచిత ప్రయాణం ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు బస్టాండ్లలో ప్రయాణికులు కిటకిటలాడుతున్నారు. ఉచిత ప్రయాణం ఊపిరాటం లేదని కొందరు ప్రయాణికులు అంటున్నారు. బస్సు సీట్లకు మించి ప్రయాణిస్తున్నారు. దాదాపు 150మంది ఒకటే బస్సులో ప్రయాణం చేయడంతో చాలామంది ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. సీట్ల వరకే ప్రయాణం చేయాలి కానీ, బస్సులు కూడా తక్కువగా ఉండటం వలన ఒకటే బస్సులో రెండు బస్సులకు సరిపడా ప్రయాణికులు ఎక్కుతున్నారని బస్సు డ్రైవర్లు అంటున్నారు. అలాగే సంక్రాంతి పండుగ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం సెలవులు ఇవ్వడంతో గురుకుల హాస్టల్లో ఉన్న విద్యార్థులు ఎవరి ఊరికి వారు పోవాలన్నా బస్సు ప్రయాణం చేయవలసిందే.. అందువల్ల కూడా బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయాణికుల రద్దీతో బస్సులను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉచిత ప్రయాణం ఇబ్బందిగా ఉన్న మంచిదేనని ప్రయాణికులు అభిప్రాయం వెలబుచ్చుతున్నారు.

## 13న సంక్రాంతి ముగ్గుల పోటీలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని 13 శనివారం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సభ్యులు చెన్నమనేని జయశ్రీ తెలిపారు. ఈ ముగ్గుల పోటీలు ఉదయం 10 గంటల నుంచి 11గంటల వరకు ఉంటాయని, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికీ మొదటి బహుమతికి రూ.2,116, రెండొవ బహుమతికి రూ. 1,116, మూడవ బహుమతికి రూ.516 ప్రోత్సహక నగదు, ముగ్గుల పోటీల్లో పాల్గొనేవారికి గిఫ్ట్ లు అందజేస్తామని తెలిపారు. పోటీల్లో పాల్గొనేవారు 83673 56765 , 83670 56765 నంబర్లలో నమోదు చేసుకోవాలన్నారు. పేర్లు నమోదుచేసుకోని వారు అదే రోజు కూడా పేరు నమోదు చేసుకొని ముగ్గుల పోటీల్లో పాల్గొనవచ్చునని పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలు సెంటర్ తనిఖీ



**వరంగల్ వాయిస్, ములుగు :** తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, శిశు, స్త్రీ, సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క),ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు గుర్రేవుల వరి ధాన్యం కొనుగులు కేంద్రాన్ని కన్నాయిగూడెం మండల ఎంపీపీ జనగాం సమ్మక్క, మండల జడ్పీటీసీ నామ కరంచందు, కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి జాడి రాంబాబు మండల కాంగ్రెస్ నాయకులు గురువారం తనిఖీ చేశారు. రైతులకు ఎటువంటి అన్యాయం జరగకూడదని, ఎప్పటికప్పుడు రైతుల ఖాతాలో డబ్బులు జమ కావాలని, సెంటర్ ఇంచార్జి రైతులను ఇబ్బంది పెడితే సెంటర్ పై తగిన చర్యలు తప్పవని, ప్రభుత్వం ప్రకారమే తుకం ఖాంట పెట్టాలని, ఒక్క గ్రాము కూడా అధికంగా తూకం తీయొద్దన్నారు. సెంటర్ ఇంచార్జి 24గంటలు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్రేవుల టౌన్ అధ్యక్షుడు మంగళారావు సత్యం, గుర్రేవుల ఉపసర్పంచ్ బొగ్గుల నాగేశ్వర్ రావు, మండల కాంగ్రెస్ నాయకులు ఆలం చిరంజీవి, బొగ్గుల సుధాకర్ సునార్కని పెద్ద మల్లయ్య, యూత్ నాయకులు కొరకట్ల మనోజు, సత్యనారాయణ, శ్రీధర్, కొరకట్ల నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలో ప్రభుత్వ పాఠశాల చదువుతున్న నిరుపేద విద్యార్థులకు చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బత్తిని అశోక్ గౌడ్ మధురవాణి లు గురువారం మండల కేంద్రంలో గల పరిశుద్ధ యోహాను దేవాలయం ఆవరణలో సైకిళ్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వాహన సౌకర్యం లేకుండా పాఠశాలకు రావడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థులను గుర్తించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైకిల్ అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలన్నారు. సైకిల్ పంపిణీ చేసిన వ్యవస్థాపకులకు ఉపాధ్యాయులు ఇతరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు ఆకుల కీర్తి కుమార్, హిమబిందు, ఆకుల అశోక్, కందిక శిల్పా, ముదురుకోళ్ల సంపత్, అనిల్ కుమార్, అరుణ్ కుమార్, ఇంద్ర కర్ణాకర్ రెడ్డి, సూరయ్య ఉన్నారు.

## రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వరంగల్ అర్బన్ అధ్యక్షుడిగా అప్పరాజు రాజు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం, గ్రేటర్ వరంగల్ అర్బన్ అధ్యక్షుడిగా అప్పరాజు రాజును నియమిస్తూ, నియామకం ఉత్తర్వులను, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమంలో గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర నాయకులు, డా తాళ్ల రవి, వడ్లకొండ వేణు గోపాల్, దాడి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. అప్పరాజు రాజు తన నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, డా.తాళ్ల రవి, రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం తన శాయ శక్తుల ప్రయత్నం చేస్తానని అన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో 11మందికి జరిమానా

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ లో మొత్తం 11మందిపై కేసు నమోదు చేసినట్లు హనుమకొండ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ జి.సీతారెడ్డి వెల్లడించారు. ఈ11మందిని కోర్ట్ లో హాజరు పరచగా రూ.16,900 జరిమానా విధిస్తూ రెండో తరగతి మేజిస్ట్రేట్ రమేష్ బాబు తీర్పునిచ్చారన్నారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన ఒకరికి రూ.600 జరిమానా విధించినట్లు సీఐ పేర్కొన్నారు.

## టెక్నో సెన్స్ స్కూల్‌లో ముగ్గుల పోటీలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గురువారం రెడ్డి పురంలోని టెక్నో సెన్స్ హై స్కూల్ లో చిన్నారులచే ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ రాజమల్లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆట, పాటలు, గేమ్స్ లలో కూడా ముందుండాలన్నారు. అనంతరం చిన్నారులు ఆట పాట లతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విమల్ సీడ్స్ వజ్రం 2244 మిర్చితో అధిక దిగుబడి

## డిస్ట్రిబ్యూటర్ శ్రీరాం రవీందర్




**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండలంలోని మర్రి పెల్లి గ్రామంలో తుమ్మల కుమార్ అనే రైతు తన భూమిలో విమల్ సీడ్స్ వారి హైబ్రిడ్ రకం మిర్చి వజ్రా 2244 విత్తనాన్ని సాగు చేయగా దీనిని రైతు చైత్ర ప్రదర్శనగా పరకాల విమల్ సీడ్ డిస్ట్రిబ్యూటర్ మణికంఠ ట్రేడర్స్ ప్రొప్రైటర్ శ్రీరాం రవీందర్, కంపెనీ ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. పరిసర గ్రామాలైన వంగపెల్లి, మర్రిపల్లి, మర్రిపల్లి గూడెం చౌటుపర్తి, ముస్త్యాలపల్లి మొగుళ్లపల్లి, పిడిసిల్ల, ఎల్లారెడ్డి పల్లె, పంగిడిపల్లె, గోపాలపురం శనిగరం, నడి కూడ, చర్లపల్లి నార్లపూర్, వెంకటేశ్వర్ల పల్లె దాదాపు 25గ్రామాల నుంచి రైతులు 400 నుండి 500 మంది రైతులు విమల్ సీడ్స్ వారి వజ్రం 2244 మిర్చి క్షేత్ర ప్రదర్శనలో వీక్షించారు. ఈ సందర్భంగా సాగు చేసిన రైతు కుమార్ మాట్లాడుతూ వజ్రం 2244 హైబ్రిడ్ మిర్చి రకం అత్యధిక వర్షాన్ని సైతం తట్టుకొని నాలుగు ఫీట్ల ఎత్తుతో మొదటి రెండు కాపులు కాసి మూడవ గ్రాఫ్ కు సిద్ధంగా ఉండి పొడవాటి కొమ్మలతో చిక్కటి కాపుతో కాయ సైజు పెద్దగా ఉండి అన్ని రకాల చీడపీడలను తట్టుకొని ముఖ్యంగా వేరు కుళ్లు, నల్లి, తామర పురుగును తట్టుకునే విధంగా చెట్టునిండా ఖాతాపూతతో ఎకరానికి ఒక్కంటికి 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చే విధంగా ఉందన్నారు. ఈ విమల్ సీడ్ వారి వజ్రా 2244 విత్తనాన్ని రైతులు నమ్మి సాగు చేసుకోవడం వలన అధిక దిగుబడి పొంది మంచి లాభాలు లభిస్తాయని రైతు తెలిపారు. ఈ కార్యక్రమంలో విమల్ సీడ్ ఏరియా మేనేజర్ అమ్మిరెడ్డి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మేలైన మంచి నాణ్యత కలిగిన రైతులకు అధిక దిగుబడి నిచ్చే విత్తనాలను రైతులు ఎంచుకోవాలన్నారు. విమల్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ గత 20 సంవత్సరాల నుండి మేలైన నాణ్యమైన విత్తనాలను రైతులకు అందజేస్తుందన్నారు. విమల్ సీడ్ కంపెనీని రైతులందరూ ఆదరించాలని మీ ఆదరణతో మరెన్నో మంచి హైబ్రిడ్ విత్తనాలను రైతులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది తిరుపతి, రాజు, ప్రశాంత్, నరేష్ బాబు, భాస్కర్, రైతులు పలువురు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కేసముద్రం పీహెచ్ సీలో ప్రధానమంత్రి టీబీ ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ అంబరీష్ ఆధ్వర్యంలో టీబీ వ్యాధిగ్రస్తులకు బలమైన పౌష్టికాహారం కోసం, పౌష్టికాహార కిట్లను డాక్టర్ సుధీర్ రెడ్డి ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్ వీబీడీసీపీ తల్లిదండ్రులైన ఇరిసాని రామ్మోహన్ రెడ్డి-సుగుణమ్మ జ్ఞాపకార్థం కేసముద్రం మండలంలో ఉన్న టీబి వ్యాధిగ్రస్తులందరికీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చేతులమీదుగా కిలో కందిపప్పు,కిలో పల్లీలు, కేజీ మంచి నూనె పాకెట్, మీల్ మేకర్ రెండు కిలోలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ టీబీ వ్యాధి గ్రస్తులందరూ టీబీ స్నటం పరీక్ష చేయించుకోవాలని, రెండు వారాల నుంచి దగ్గు ఉన్నచో ఖచ్చితంగా పరీక్ష చేయించుకోవాలని, దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని మరిన్ని వివరాలకు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ మురళీధర్, డాక్ట డాక్టర్ నంబి కిషోర్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ శివరాం, డాక్టర్ శ్రీకాంత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్టార్జునరావు, వడ్డెబోయిన శ్రీనివాస్, కేవీ.రాజు, పురుషోత్తం హెల్త్ ఎడ్యుకేటర్స్ హెచ్ఈఓ రామకృష్ణ, సూపర్ వైజర్ ఫాహిముద్దీన్, టీబీ కోఆర్డినేటర్ వైఎన్ శ్వేత, అశోక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదాయ పన్ను నియమ నిబంధనలపై అవగాహన ఉండాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఆదాయ పన్ను చెల్లిపుల విషయంలో అధికారులు, ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలపై అవగాహన ఉండాలని కేంద్ర ప్రభుత్వ అధికారి జిల్లా ఇంచార్జి ఆదాయ పన్ను అధికారులు సునీల్ కుమార్ మిత్రా, మాధవి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ ఆదాయ పన్ను శాఖ ఆధ్వర్యంలో అధికారులకు/డీడీఓలకు ఉద్యోగుల ఆదాయ పన్నుల చెల్లింపు, త్రైమాసిక, వార్షిక రిటర్న్ దాఖలు విషయంలో అధికారులు ఏ విధమైన నియమాలను పాటించాలి, అదే విధంగా వేటి వేటికి ఎటువంటి ఫారాలు సమర్పించాలి, ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అన్న అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా అధికారులు, మండల అధికారులు అడిగిన సందేహాలను ఆదాయ పన్ను అధికారి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రమాదేవి, జిల్లా ఖజానా అధికారి నాగన్న దొర, డిప్యూటీ సీఈఓ నర్మద, సీపీఓ సుబ్బారావు, కలెక్టరేట్ ఏ.ఓ వెంకటరమణ, తొర్రూరు, మరిపెడ మునిసిపల్ కమిషనర్లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ముగ్గుల పోటీలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ప్రగతి సింగారంలోని సన్ రైజ్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వివిధ రకాల రంగులతో అందమైన ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి మానస 4వ తరగతి, ద్వితీయ బహుమతి శరణ్య 4వ తరగతికి ప్రిన్సిపాల్ తిరుపతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ రకమైన పోటీలు నిర్వహించడం వలన పిల్లల్లో పోటీ తత్వం, సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### అమ్మాపురంలో ..

**వరంగల్ వాయిస్, తొర్రూరు :** మండలంలోని అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాలను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక మంచి స్నేహపూర్వక వాతావరణం అలవాటు చేసుకునే విధంగా, పోటీతత్వాన్ని పెంపొందించుకునే విధంగా ఈ పోటీలు ఉపయోగపడతాయని గుర్తు చేశారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం హరికృష్ణ చారి, వెంకన్న, శ్రీనివాసచారి, రత్నశేఖర్, రమేష్, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, ధనలక్ష్మి, సుగుణమ్మ, హేమలత, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**ఘనంగా సెయింట్ జోసెఫ్ హై స్కూల్ స్పోర్ట్స్ డే**




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పిల్లలను చదువుల్లోనే కాకుండా క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు కృషి చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండలోని కుమార్ పల్లి సెయింట్ జోసెఫ్ హై స్కూల్ యన్యువల్ డే, స్పోర్ట్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులు



క్రమశిక్షణను నేర్పాలన్నారు. తల్లి దండ్రులు వారికి కేవలం చదువులకే కాకుండా క్రీడా రంగాల్లో ప్రోత్స హించాలని, వారి భవిష్యత్తును వారినే ఎంచుకునేలా తీర్చి దిద్దాలన్నారు. విద్యార్థులు తల్లి దండ్రులను గౌరవించాలని, రేపు మిమ్ములను వారు గౌరవిస్తారని తెలిపారు. గెలుపు ఓటములు ఒకే విధంగా చూడాలని, ఈ నాటి ఓటమి రేపటి విజయానికి నాందిగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, టీపీసీసీ ఎస్సీ డిపార్టుమెంటు కో-ఆర్డి నేటర్ ఎం.పి ఆనంద్, డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, నాయకులు ముప్పిడి శ్రవణ్, గుత్తికొండ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్సా నూతన అధ్యక్షుడిగా ఉషన్ నాయక్



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ అత్యున్నత విద్యార్థి సంఘం అయిన కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ అసోసియేషన్ (కుర్సా) అధ్యక్ష పదవిలో ఉషన్ నాయక్ ను నియమించినట్లు మాజీ కుర్సా అధ్యక్షుడు నరేష్ ప్రకటించారు. గురువారం కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ అందరూ బాస్కెట్ బాల్ గ్రౌండ్ లో సమావేశం నిర్వహించగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఉషన్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎండీ పాష, ఉపాధ్యక్షులుగా కల్లెపల్లి ప్రశాంత, వెంకట్ నాయక్, జానకి రాములు, శ్యామల, సలహా దారులుగా డా. ప్రేమ సుందర్, డా.మేడారపు సుధాకర్, నర్సింహ రావు, నరేష్, మార్క కిరణ్, సహాయ కార్యదర్శులుగా రూబీనా, శ్రీకాంత్, సోమరాజు కమిటీ సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది. తన నియామకం కోసం సహాయం చేసిన స్కాలర్లందరికి ఉషన్ నాయక్ ధన్యవాదాలు తెలియజేశారు. ఇక పై స్కాలర్ సమస్యల మీద, స్కాలర్ సంక్షేమం కోసం పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ స్కాలర్ విష్ణు వర్ధన్, రమేష్, నరేష్ దేవేందర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఎంపీగా డాక్టర్ నిరంజన్‌కు ఛాన్స్ ఇవ్వాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వ్యవస్థాపక బీఆర్ఎస్ విద్యార్థి, కేయూ అధ్యాపక నాయకుడు,మేధావి, డాక్టర్ బి.నిరంజన్ బీఆర్ఎస్ వరంగల్ ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇచ్చి తనను పెద్ద మనసుతో ఆశీర్వదించాలని కోరుతూ తెలంగాణ భవన్ లో బుధవారం బీఆర్ఎస్ లోని పలువురు ముఖ్య నాయకులను కలిశారు. ముఖ్యంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పశ్చిమ, తూర్పు పార్టీ ఇంచార్జీలు మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, నరేందర్, వర్ధన్నపేట ఇంచార్జి ఆరూరి రమేష్, భూపాలపల్లి ఇంచార్జి గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ భవన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి తదితరులను స్వయంగా కలిసి వినతి పత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు. వారు కలిసిన అందరూ కూడా మొదటి నుంచి బీఆర్ఎస్ విద్యార్థి నాయకుడిగా తెలంగాణ ఉద్యమం చేస్తున్న మీకు వరంగల్ ఎంపీ టికెట్ రావాలని మేము కూడా కోరుకుంటున్నామని తమ మద్దతు ఉంటుందని సానుకూలంగా స్పందించారు.

# ఘనంగా సత్యం ప్రీస్కూల్ వార్షికోత్సవం

**అలరించిన చిన్నారుల ప్రదర్శనలు**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శివనగర్ లో సత్యం ప్రీస్కూల్ 13వ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ చెరుకు వేణు ప్రసాద్, ప్రిన్సిపాల్ చెరుకు సరిత పాల్గొని స్కూల్ వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. సత్యం ప్రి స్కూల్ చిన్నారుల ప్రదర్శన, నృత్యాలు అందరిని అలరించాయి. ఇందులో చిన్నారుల ప్రదర్శన అందరినీ ఆకర్షించింది. మొదటగా చేసిన



స్వాగత ప్రదర్శన తల్లిదండ్రులను ఆకట్టుకొంది. ఈ కార్యక్రమంలో దాదాపు 120మంది చిన్నారులు నృత్య ప్రదర్శన , నాటికలు వేశారు. కరస్పాండెంట్ వేణు ప్రసాద్ కార్యక్రమానికి సహకరించిన పాఠశాల సిబ్బందిని అభినందించి మాట్లాడారు. టీచర్స్ రాధిక, సంధ్య,శోభ, సత్యప్రియ, కల్పన, శోభ, మౌనిక, డాన్స్ మాస్టర్ అజాద్ శివాజీ పాల్గొనగా, వాఖ్యాతగా చెరుకు లేఖన ప్రసాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా ఒడ్డె ఓబన్న జయంతి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, వరంగల్ జిల్లా వారి కార్యాలయములో శ్రీ ఒడ్డె ఓబన్న జయంతి ఉత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పుష్పలత, సహాయ వె.త. అభివృద్ధి అధికారి సురేందర్, ఏఓ యం.చంద్రశేకర్, వసతి గృహ సంక్షేమాధికారి యం.జోసెఫ్, వడ్డెర కుల సంఘం నాయకులు పల్లపు సమ్మయ్య, రాష్ట్ర వ్యవస్థాపకుడు పల్లపు రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లపు రాజేందర్, బొంతు అయిలయ్య, జిల్లా అధ్యక్షులు ఎస్.అయిలయ్య, శివరాత్రి ప్రదీప్, పి.నవీన్, యం.రంజిత్, పి.మహేష్ తదితరులు జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని వరంగల్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఈ ప్రకటనలో తెలియజేశారు.

## నారగోని స్వప్నకు పరామర్శ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి అమ్మ పెద్దకర్మ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బెడద వీరన్న కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఎసిరెడ్డి ప్రభాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కలకుట్ల కుమార్, మైనార్టీ నాయకులు ఎండీ పాయిమ్, ఎండీ మోహిన్, ఎంఎం నగర్ మైనార్టీ నాయకులు షబ్బీర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు బంగారు శ్రీనివాస్, సిరబోయిన కిరణ్, మాదాసి మధుకర్, అచ్చ సంపత్, గీకూరు నాగరాజు, అచ్చ కార్తీక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాయకులు మేడదుల రాణి మైనార్టీ38 డివిజన్ అధ్యక్షురాలు నస్రినా, రజిత, సునీత తదితరులు పాల్గొన్నారు.

## చార్‌బౌలి పాఠశాలలో ముగ్గుల పోటీలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ఎల్ బీ నగర్ లోని ప్రభుత్వ చార్ బౌలి పాఠశాలలో గురువారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. సంక్రాంతి సెలవులు శు క్రవారం నుంచి ప్రారంభం కావడంతో ముందుగానే విద్యార్థినిలు పాఠశాల ఆవరణలో పలు రకాల రంగుల రంగులు ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీలో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల నుంచి మూడు బహుమతుల చొప్పున ప్రకటించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ ఎర్రబెల్లి నర్సింగరావు, ఉపాధ్యాయులు సుకన్య, బాలగంగాధర తిలక్, హరికృష్ణ, అశోక్, రమేష్, శ్రీనివాస్, అలీ పాల్గొన్నారు.

## స్టేట్ టీచర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, ములుగు :** వెంకటాపూర్ మండలం కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో ఎస్ టీయూ వెంకటాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండల విద్యా శాఖ అధికారి సామల శ్రీనివాసులు చే ఎస్ టీయూ క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం వివిధ పాఠశాలలో క్యాలెండర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ టీచర్స్ యూనియన్ వెంకటాపూర్ మండల శాఖ అధ్యక్షుడు లకావత్ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గజవెల్లి విష్ణు, జిల్లా కార్యదర్శులు చెవుల మహేష్, లవనిక, మండల అసోసియేట్ అధ్యక్షుడు రమేష్, ఆర్థిక కార్యదర్శి బిళ్ల స్రవంతి, ఎంఆర్సీ సిబ్బంది కరుణాకర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# డెవిల్ కలెక్షన్స్ వీక్

నందమూరి కళ్యాణ్ రామ్ సినిమా 'డెవిల్' గతనెల విడుదలైంది. ఈ సినిమాకి చెప్పుకోదగ్గ రివ్యూస్ మాత్రం రాలేదనే చెప్పాలి. ఈ సినిమా కొంచెం వివాదంలో కూడా వుండింది. సంక్రాంతికి కొత్త సినిమాలు విడుదలవుతుండంతో ఇక డెవిల్‌కు కలెక్షన్లు కష్టమేనని అంటున్నారు. ముందుగా నవీన్ మేడారం ఈ సినిమాకి దర్శకుడు, కానీ మధ్యలో ఈ సినిమాకి తనే దర్శకత్వం చేశానని నిర్మాత అభిషేక్ నామ చెప్పారు. అందుకని దర్శకుడిగా అభిషేక్ నామ పేరు వేసుకున్నారు. ఈ సినిమా విడుదలకి ముందు రోజు నవీన్ మేడారం ఈ 'డెవిల్' సినిమా గురించి ఒక పెద్ద లేఖని తన సామజిక మాధ్యమంలో పెట్టారు కూడా. ఇలా ఒక వివాదంలో విడుదలైన ఈ సినిమా కథ 1945 సంవత్సరం ప్రాంతంలో జరిగిన కథ. ఈ సినిమాకి నిర్మాత అభిషేక్ నామ చాలా ఖర్చు పెట్టారని పరిశ్రమలో ఒక టాక్ నడుస్తోంది. సుమారు రూ.40 కోట్లకి పైగానే ఖర్చు పెట్టారని అంటున్నారు, మరి అది ఎంతవరకు నిజమనేది నిర్మాతకు తెలియాలి. కానీ ఇది పీరియడ్ డ్రామా కథ కాబట్టి, ఒక్కో సన్నివేశం చూస్తూ ఉంటే ఈ సినిమాకి బాగానే ఖర్చు పెట్టినట్టుగా కనపడుతోంది. కళ్యాణ్ రామ్ పక్కన సంయుక్త కథానాయికగా నటించగా, ఇందులో మాళవిక నాయర్ ఇంకో ముఖ్య పాత్రలో కనపడింది. కళ్యాణ్ రామ్ ఒక గూఢచారిగా నటించిన ఈ సినిమాలో ఇంకా చాలామంది నటీనటులు కనపడతారు. అయితే వారం రోజులకి ఈ సినిమా షేర్ రూ.10 కోట్లు మాత్రమే కలెక్టు చేసిందని, ఇంకా రూ.10 కోట్లకి పైగా వస్తేనే ఈ సినిమాకి బ్రేక్ ఈవెన్ అవుతుందని ట్రేడ్ అనలిస్ట్స్ అంటున్నారు. అయితే అది చాలా కష్టమని కూడా చెపుతున్నారు.





# ప్రభాస్ కల్కి డేట్ ఫిక్స్..

## తేదీని ఖారు చేసిన మూవీ మేకర్స్

రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్ అండ్ ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్ 'కల్కి 2989 ఏడీ' విడుదల తేదీ  ఖరారు చేశారని తెలిసింది. మెగాస్టార్ చిరంజీవి క్లాసిక్ ఫిల్మ్ రిలీజ్ రోజే ఆ సినిమా థియేటర్లలోకి రానుందని సమాచారం. మే 9, 2024లో 'కల్కి' సినిమాను విడుదల చేయడానికి నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ సన్నాహాలు చేస్తోందని ఫిల్మ్ నగర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఆ రోజే ఎందుకు? స్పెషాలిటీ ఏమిటి? అంటే... చిరంజీవి, శ్రీదేవి జంటగా వైజయంతి మూవీస్ ప్రొడ్యూస్ చేసిన 'జగదేక వీరుడు అతిలోక సుందరి' ఆ రోజే విడుదల అయ్యింది. మే 9కి, 'కల్కి' సినిమాకు మరొక అనుబంధం ఏమిటంటే... దర్శకుడు నాగ్ అశ్విన్. ఆయన దర్శకత్వం వహించిన సావిత్రి బయోపిక్ 'మహానటి' విడుదలైనది కూడా ఆ రోజే. వైజయంతి మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా పతాకంపై అశ్వినీదత్ కుమార్తెలు స్వప్న దత్, ప్రియాంక దత్ ఆ సినిమాను ప్రొడ్యూస్ చేశారు. దర్శక, నిర్మాతలకు బాగా కలిసి వచ్చిన రోజు కావడంతో మే 9న 'కల్కి'ని కూడా విడుదల చేయాలని డిసైడ్ అయ్యారని తెలిసింది. మహానటి' తర్వాత నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'కల్కి 2989 ఏడీ'. ఈ చిత్రాన్ని రూ. 400 కోట్ల నిర్మాణ వ్యయంతో తెరకెక్కిస్తున్నట్లు టాలీవుడ్ టాక్. తొలుత ఈ సినిమాను సంక్రాంతికి విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే... ప్రభాస్ 'సలార్' డిసెంబర్ 23న థియేటర్లలోకి వచ్చింది. ఆ సినిమా విడుదల తేదీ వెల్లడించిన సమయంలో సంక్రాంతికి విడుదల కాదని ప్రేక్షకులకు సైతం అర్థమైంది. వేసవిలో విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 'కల్కి' సినిమాలో ప్రభాస్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపిక పదుకోన్ కథానాయికగా నటిస్తున్నారు. ప్రభాస్, దీపిక జంటగా నటిస్తున్న తొలి చిత్రమిది. తెలుగులో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరసన 'లోఫర్'... హిందీలో 'ఎంఎస్ ధోని', 'బాఘీ 2', 'భారత్', 'ఏక్ విలన్ రిటర్న్స్' సినిమాలు చేసిన దిశా పటానీ కీలక పాత్ర చేస్తున్నారు. ఆమెది సెకండ్ హీరోయిన్ రోల్ అని టాక్. భారతీయ చిత్ర పరిశ్రమలో లెజెండరీ హీరోలు బిగ్ బి అమితాబ్ బచ్చన్, లోక నాయకుడు కమల్ హాసన్ సైతం 'కల్కి 2989 ఏడీ' సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హాసన్ విలన్ రోల్ చేస్తున్నారని సమాచారం. అయితే... ఆ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా వెల్లడించలేదు.





# మరోమారు జోరుగా ..

## విజయ్ దేవరకొండ.. రష్మికల పెళ్లి పుకార్లు

చిత్రరంగంలో పుకార్లు సమజమే. కొన్ని పుకార్లు అప్పుడప్పుడూ నిజం అవుతుంటాయి. అయితే కొన్నిసార్లు వీటిని తట్టుకోవడం కూడా కష్టమే. టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ, రష్మిక గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఇటీవలే విజయ్ దేవరకొండ ఖుషి సినిమాతో ప్రేక్షకుల ముందుకురాగా.. రష్మిక యానిమల్‌తో ఏకంగా బ్లాక్ బస్టర్‌నే ఖాతాలో వేసుకుంది. అయితే ఈ ఇద్దరూ గతకొంత కాలంగా వీళ్లిద్దరూ ప్రేమలో ఉన్నారని, త్వరలో పెళ్ళి కూడా చేసుకుంటారని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. దీనికి తోడు అప్పుడప్పుడు వీరిద్దరూ కలిసి ఒకే లోకేషన్‌లో దిగిన ఫోటోలను వేర్వేరుగా ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ ఆ వార్తలకు మరింత బలం చేకూర్చుతున్నారు. ఇదిలావుంటే.. వీరికి సంబధించిన మరో న్యూస్ తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇంతకీ ఆ విషయం ఏంటంటే.. ఈ టాలీవుడ్ స్టార్స్ త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నారట. పెళ్లికి సంబంధించిన ఏర్పాట్లు కూడా స్టార్ట్ అయినట్లు సమాచారం. ఇక ఫిబ్రవరి రెండవ వారంలో ఇద్దరూ తమ ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన వార్తను అధికారికంగా ప్రకటించనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక ఇది చూసిన అభిమానులు ఇది ఫేక్ న్యూస్ అని అంటుడగా.. మరికొందరు వీరిద్దరి జోడి బాగుంటుందని, క్యూట్ పెయిర్ అని కామెంట్స్ చేస్తున్నారు.



గురువారం 11, జనవరి 2024
www.warangalvoice.net



# అబద్ధాల ముందు అభివృద్ధి ఓడిపోయింది

**నోటికి వచ్చిన వాగ్దానాలతో ప్రజలను మోసగించారు**

**రిజర్వేషన్, పోడు భూములు ఇచ్చిన గిరిజనులు మద్దతివ్వలేదు**

**బలమైన ప్రతిపక్షంగా బీఆర్ఎస్**

**ప్రజలు మనల్ని పూర్తిగా తిరస్కరించలేదు**

**మానుకోట పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో కేటీఆర్**

**వరంగల్ వాయిస్, డోర్నకల్:** కాంగ్రెస్ వాళ్లు చేసిన తప్పుడు ప్రచారం నమ్మి ప్రజలు గొప్పగా పని చేసిన నాయకులను తిరస్కరించారు, కాంగ్రెస్ అబ్ధదాల ముందు రాష్ట్రంలో జరిగిన, జరగాల్సిన అభివృద్ధి ఓడిపోయిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రేషన్ కార్డులు ఇవ్వలేదని తప్పుడు ప్రచారం చేశారు. తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 6,47,479 రేషన్ కార్డులు ఇచ్చింది. అంతేకాదు దేశంలో అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమే. ప్రభుత్వ ఉద్యోగులకు సైతం అత్యధిక వేతనాలు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కానీ, మేము చెప్పుకోలేదు, ప్రచారం చేసుకోలేదన్నారు. దేశంలో అందరికన్నా ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగులకు 73 శాతం జీతాలు పెంచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. 29 లక్షల ఫించన్లను 46 లక్షలకు పెంచినా ఏనాడు చెప్పుకోలేదే ప్రచారంలో విఫలమయ్యామని చెప్పుకొచ్చారు. వందలాది సంక్షేమ కార్యక్రమాలు మన ప్రభుత్వ హయాంలో అమలు చేసినా, ఏనాడు కూడా ప్రజలను లైన్‌లలో నిలబెట్టలేదన్నారు. ప్రజల సౌకర్యమే చూసాము కానీ రాజకీయ ప్రయోజనం, రాజకీయ ప్రచారం గురించి ఏనాడు ఆలోచించలేదని, అందుకే కాంగ్రెస్ పార్టీ అబద్ధాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్ లోని నతెలంగాణ భవన్‌లో నిర్వహించిన మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై విధంగా వ్యాఖ్యానించారు. ప్రజలు మనల్ని పూర్తిగా తిరస్కరించలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

### ఎంపీ ఎన్నికలే బీఆర్ఎస్ గెలుపునకు సోపానం..

ప్రజలు మనకు పదేళ్లు అవకాశం ఇచ్చారు. అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా అనుకోలేదు. సాధ్యపడని, నోటికి ఏది వస్తే అది హామీలుగా ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేపట్టారు. ఆరు గ్యారెంటీలు అంటూ 420 హామీలిచ్చారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి మూడో వంతు సీట్లు 39వచ్చాయి. 14 స్థానాల్లో ఓటమి కేవలం గరిష్ఠంగా 6వేల ఓట్లతోనే జరిగింది. మొత్తంగా కాంగ్రెస్ పార్టీకి మనకు తేడా కేవలం 1.85 శాతమే అన్నారు. స్థానిక సంస్థల నుంచి మెదలుకొని, అసెంబ్లీ దాకా బలమైన నాయకత్వం ప్రతిపక్షం బీఆర్ఎస్ ది అన్నారు. అన్నిటికి మించి కేసీఆర్ లాంటి గొప్ప నాయకుడు బీఆర్ఎస్ రథసారది అనే విషయం అందరూ గుర్తుంచుకోవాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలే మన గెలుపునకు సోపానం కావాలన్నారు.

### పార్టీని బలోపేతం చేద్దాం..

ఎన్నికల ముందు రైతు రుణమాఫీ చేస్తామంటూ రేవంత్ రెడ్డి అనేక మాటలు మాట్లాడారు. రుణం ఉన్నవాళ్లే కాదు, వ్యవసాయ రుణం లేని వాళ్లు కూడా తీసుకోండని సూచించారు. అధికారంలోకి రాగానే వెంటనే రుణమాఫీ చేస్తామన్నారు. ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చే దారిలేకనే అప్పులంటూ, శ్వేతపత్రాలంటూ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదు. ఇలాంటి పార్టీ సమావేశాలను వరుసగా పెట్టుకుందాం. అనుబంధ సంఘాలను బలోపేతం చేసుకుందామన్నారు. పార్టీకి అన్ని వర్గాలను దగ్గరయ్యేలా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. గిరిజనులకు స్థానిక సంస్థల రిజర్వేషన్ తో పాటు.. పోడు భూముల పట్టాల పంపిణీ, అనేక ఇతర సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో కొనసాగించింది. అయినా గిరిజనులు ఎక్కువ ఉన్న చోట్ల కూడా ప్రజలు పూర్తి మద్దతు మనకివ్వలేదన్నారు. ఇలాంటి వాటన్నింటిపై ఆత్మవిమర్శ చేసుకుని ముందుకు పోదామని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ మంత్రులు హరీష్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మానుకోట బీఆర్ఎస్ అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని మాజీ ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇంచార్జిలు, ముఖ్యనేతలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ యూనివర్సిటీల ఆర్డినెన్సును పునః సమీక్షించండి

**ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయండి**

**ముఖ్యమంత్రికి దాసు సురేష్ లేఖ**



**వరంగల్ వాయిస్, బాగ్ లింగం పల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లు 2018 ద్వారా 5 ప్రైవేట్ యూనివర్సిటీలకు ఆమోదం తెలుపుతూ గత ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్సుతో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆయా యూనివర్సిటీ ప్రవేశాలలో రిజర్వేషన్ అవకాశాలలను కోల్పో తున్నారని, దీనిని ప్రభుత్వం వెంటనే పునః సమీక్షించి ఎస్సీ, ఎస్టీలతో బాటు బీసీలకు సహితం రిజర్వేషన్లు దక్కేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యాలయానికి పంపిన ఒక లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి ప్రభుత్వాలు విద్యావ్యవస్థను నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రాథమిక ,ఉన్నత, సాంకేతిక విద్య కోసం వెచ్చిస్తున్న బడ్జెట్ క్రమంగా క్షీణిస్తూ వస్తుందన్నారు. 2014-15 వార్షిక బడ్జెట్లో 10.89 శాతం వెచ్చించగా 2022-23నాటికి 6.24 శాతం అనగా 16వేల 42కోట్లు మాత్రమే కేటాయించిందని పేర్కొన్నారు. ఇందులో 1962కోట్లు మాత్రమే ఉన్నత విద్యకు వెచ్చించి ప్రభుత్వం యువతకు నాణ్యమైన విద్యను అందించాల్సిన భాద్యతను ప్రైవేట్ యూనివర్సిటీలకు కట్టబెట్టి చేతులు దులుపుకుంటున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి వెచ్చించాల్సిన సబ్ ప్లాన్ నిధులను విద్యాశాఖకు తరలించామని 2019లో మంత్రి సబితా ఇంద్రా రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి గుర్తుచేశారు. గత ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులపై నియంత్రణ లేకుండా మధ్యతరగతి కుటుంబాలకు విద్యను దూరం చేసే ప్రయత్నాలు చేసిందన్నారు. కన్వీనర్ కోటాలో కూడా బీసీ విద్యార్థులకు పూర్తి స్థాయిలో ఫీజు రీయింబర్స్ మెంట్ జరగడం లేదన్నారు. రాష్ట్రంలో 1,32,440 మంది బీసీ విద్యార్థులు 281మహాత్మా జ్యోతిబా పూలే సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా విద్యను అభ్యసిస్తుండగా హాస్టల్లకు సొంత భవనాలు లేక విద్యార్థులు, స్టాఫ్ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ విద్యా విధానమే భవిష్యత్ తరాలకు విజయ నినాదం అవుతుందని, అందుకే విద్యావ్యవస్థను రాష్ట్రంలో బలోపేతం చేయడానికి నిపుణులతో కూడిన ఒక ప్రత్యేక సలహా మండలిని ఏర్పాటుచేయాలని ముఖ్యమంత్రిని కోరారు.

# ఏసీబీకి చిక్కిన జనగామ డీఎంహెచ్ఓ

**రూ.50వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారి**

**వరంగల్ వాయిస్, జనగామ :** జనగామ డీఎంహెచ్ వో లంచం తీసుకుంటూ అవినీతి నిరోధకశాఖ అధికారులకు అడ్డంగా చిక్కారు. డీఎంహెచ్ఓ ప్రశాంత్, జూనియర్ అసిస్టెంట్ ఆజాద్ రూ.50వేలు లంచం తీసుకుంటున్నారని అందిన సమాచారం మేరకు ఏసీబీ అధికారులు నిఘా వేశారు. ఈ క్రమంలోనే బుధవారం డీఎంహెచ్ఓ ప్రశాంత్, జూనియర్ అసిస్టెంట్ ఆజాద్ బాధితుడి నుంచి డబ్బులు తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.








# ముందస్తు సంక్రాంతి వేడుకలు

**తాళ్ల పద్మావతి ఒలింపియాడ్ పాఠశాలలో సంబురాలు**

**ముగ్గుల, గాలిపటాల పోటీలు**

కాజీపేటలోని తాళ్ల పద్మావతి ఒలింపిడియాడ్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, గాలిపటాల పోటీలు నిర్వహించారు. పాఠశాలలో చదివే విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులను ధరించి, రంగు రంగు హరివిల్లుల లాంటి ముగ్గులను వేశారు. బాలురు గాలిపటాల పోటీలో పాల్గొని ఈ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామీణ వాతావరణం ఉట్టిపడేట్టు పాఠశాల ప్రాంగణంలో ఇల్లు, గంగిరెద్దులు మొదలగు నమూనాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ సంబరాలను పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులు సంక్రాంతి పాటలకు నృత్యాలు చేశారు. పాఠశాల అధ్యాపకులు విద్యార్థులకు భోగి పండ్లు, పూలు పోసి ఆశీర్వచనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు వేసిన పెద్ద పెద్ద ముగ్గులు ఆకర్షణీయంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం, డైరెక్టర్ డాక్టర్ తాళ్ల వంశీ, చైతన్య, కోఆర్డినేటర్ అఫ్జల్ ఉన్నిసా, మహేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, యామిని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**- వరంగల్ వాయిస్, కాజీపేట**

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com